ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 7-3-1965

పెదక

విధిలిఖితం

బస్సుగుమీద రేకులు పెట్టుకుని ఏదో ఆలోచిస్తూ రోడ్డు మీద కు చూస్తోంది సుజాత. విశాలమైన కళ్ళు అలసటమైనకోలుమొహం వన్నగాపొడుగ్గా తెల్లగా అందాల శిల్పంలా సౌందర్య రాసిలా మెరిసిపోతోంది సుజాత సాయంకాలం నీరెండ కిటికీలోంచి సుజాత మొహంమీదపడి ఆమె అందానికి మెరుగులు దిద్దుతోంది. రోడ్డుమీద జనం ఎవరివనిమీద వారు ఉరుకులు, పరుగులు, వేడకలతోగమ్యంవైపుకేదుకు పయనమవుతున్నారు. కొత్తగా పెళ్ళయినజాళ్ళుతోమోను ఓ అందమైన జంట-కబుర్లు వప్పుతూ గట్టిగా కబుర్లు చెప్పుకుంటూ రోడ్డు అనే విషయం కూడా మర్చిపోయి వ్యవ్వాన్నవత్తలో నడుస్తున్నారు. రోడ్డుమీదకు చూస్తున్న సుజాత జాళ్ళిద్దర్ని చూసింది. మొహం ఒక్కసారి రక్తంలేనిదానిలా పాలిపోయింది. బాధగా మొహం పక్కకు తిప్పేసుకుంది. అప్పటివరకు శూన్యంలోకి చూస్తున్న ఆ అందమైన కళ్ళు, నీళ్ళతో నిండిపోయాయి. నెమ్మదిగా అడుగుపేస్తూ నీరెకొంగుతో కళ్ళుతుడుచుకుంటూ వస్తున్న కూతుర్ని అప్పుడే వాళ్లింటికి వస్తున్న సుభద్రమ్మ చూసింది. యథాలాపంగా కిటికీలోంచి చూసింది. వస్తూతూ. తళుక్కుతూ వెళ్తున్న జంట ఆమె కళ్ళబడింది. విషయం అర్థం చేసుకున్న సుభద్రమ్మ గుండెలు బాధతో దుఃఖంతో బరువెక్కాయి. కూతురు కన్నీళ్ళకు కారణం అర్థమైపోయింది. ఆ బాధను తను తీసివేయలేదు. ఆ దుఃఖాన్ని తను అరికట్టలేదు. ఏమీ చేయలేని అసమర్థురాలు తను. కన్నందుకు ఒ.ని పరిస్థితికి కుమిలిపోవడం తప్ప తను చేయగలిగిందేమీలేదు అనుకుంటూ జారిపోతున్న కన్నీటిని బలవంతంగా అణుచుకుంటూ సుజాతతో అంది సుభద్రమ్మ: "అమ్మాయ్! మీ స్నేహితురాలింట్లో యివాళ పేరంటం కామోసు. మర్చిపోయావుటే....అప్పుడే అయిదవబోతోంది. వెళ్ళవూ? పాపం నిన్ను పంపమని ఒకటే దేవుళ్ళాడింది. వేళాపాళా లేదంటే యింకా వంటకాలేదు. మీ నాన్నగారు యింట్లోలేరు. యింటికి జాళం వేసి వద్దామంటే ఎవరన్నావస్తే ఎలా? యిద్దరం వెళ్ళకపోతేఅమ్మాయి బాధపడ్తుంది. పోనీ నువ్వేళ్ళమ్మా"? అప్పటివరకు తలవంచుకుని తల్లిమాటలు వింటున్న సుజాత తలెత్తి తల్లికేసిచూసి "వెళ్లాలంటావా అమ్మా" అంది నెమ్మదిగా- ఆ అడగడలోని అర్థాన్ని గహించింది సుభద్రమ్మ బాధగామూలిగింది ఆమె హృదయం.

"బాగుంది నువురాకపోతే ఆ అమ్మాయి వూరుకుంటుందా? అలా అడుగుతున్నా వెమిటే ఆలోచించు నీ యిష్టం. వెళితే త్వరగా బయలుదేరు. చీకటిపడకుండా వచ్చేయచ్చు. ఒక్కదానివే వెళ్ళాలి." వాత్సల్య పూరిత నేత్రాలతో కూతురికేసిచూసింది సుభద్రమ్మ పేరంటం వెళితే నవ్వాలి సుజాత ప్రాణం కాస్త తెరిపిగా వుండి కాసేపు బాధను మర్చిపోతుందని ఆవిడ అభిప్రాయం. కొంతసేపు ఆలోచించి సరే వెళ్తానమ్మ అని గబగబా గదిదేపు నడిచింది సుజాత కూరుకు వెళ్ళిందిగా ఏమారుచూసి గాఢంగా నిట్టూర్చి వంటింట్లోకి నడిచిందిసుభద్రమ్మ.....

విశాలమైన హాల్లో మెర్క్యురీలైట్ తెల్లటి పాలనురగలాంటి కాంతిని వెదజల్లుతోంది. హాలు నిండా రంగు రంగుల చీరలు రెపరెపలాడుతున్నాయి. అమ్మాయిలు, అంతా రకరకాలుగా ఖబుర్లు చెప్పుకుంటున్నారు. సుజాత వెళ్ళగానే మెట్లెక్కుతు వస్తూండడం ఒక ముత్తైదువుకు గంధం రాస్తున్న గీత చూసింది. చేతిలో వున్న గంధం గిన్నె బల మీద పెట్టేసి ఒక్కంగలో వీధిలోకి వచ్చి "వాళ్లో సుజీ! వచ్చావా? అరయిపోయే వరికి నువురావేమో అనుకున్నాను. కిం చెప్పద్దూ....? వు యింతవరకు రానందుకు నీ మీద పీకదాకా కోపం వచ్చేసింది. ఇప్పుడు రిగిపోయిందిలే. నా కోపం యిలా ఇంటే మా అక్కగారి బాబు సుజాత పిన్ని .... సుజాత పిన్ని అని ఒకటే వేడువు వాడ్ని ఏమదాయించలేక చస్తున్నాను. పరే సోరి కేగాని పద లోపలికి పోదాం" అంది సుజాత చిన్నగా నవ్వి గీతతో లోపలికి నడిచింది. హాల్లో సుజాతను చూడగానే అప్పటివరకు డబ్బాలో రాళ్ళేసినట్లు గలగల మాట్లాడుకునే అమ్మలక్కలందరూ మాటలు ఆపి సుజాతను చూసి నవుకుంటూ ఒకళ్ళతో ఒకళ్ళు గుసగుసలు మొదలెట్టాయి. అంతా ఒకసారి తన్ని చూసి గుసగుసలాడుతూంటే సుజాత మనసు బాధతో విలవిల్లాడింది "అంతా తనగురించే మాట్లాడుకుంటుపన్నారు. అవును....తన గురించే మాట్లాడుకుంటున్నారు" అని గొణుక్కుంది. గీత పేరంటాళ్ళకందరికీ దూరంగా వున్న రావదగ్గరకు లాక్కుపోయింది సుజాతను....ఇద్దరూ కూర్చున్నారు. గీత మళ్ళీ మొదలెట్టింది. వాళ్ళ అక్కయ్యగారి బాబు గురించి పరధ్యానం గావించటోంది సుజాత శరీరమైతే గీత పక్కన వుందికాని సుజాత మనసు మాత్రం అమ్మలక్కల చుట్టూ పరిభ్రమిస్తోంది మాట్లాడుతూ మాట్లాడుకూ హఠాత్తుగా అంది గీత: "మజ్జీ నేనొకటి అడుగుతాను. ఏమీ బాధపడవు కదా?" పరధ్యానంగా చూస్తున్న సుజాత గీత ప్రశ్నకు ఉలిక్కిపడి సర్దుకూర్చుంది. "ఉహు బాధపడను. అడుగు." అంది నవుతూ

మీ వాళ్ళ దగ్గర్నుంచి మళ్ళీ ఏమైనా కబురు వచ్చిందిచే?"

సుజాత వదనంలో సంతోష రేఖలు మాయమయ్యాయి. మొహమంతా క్షణంలో వేదనా పూర్ణమైపోయింది. కళ్ళల్లో నీళ్ళునిలిచాయి, మనసు దుఃఖంతో మెలిదిరిగిపోయింది. పెద వులు దుఃఖ చిహ్నాంగా అదురుతున్నాయి. సుజాతను చూసి వులిక్కిపడింది గీత. "సుజ్జీ నిన్ను బాధ పెట్టాను కదూ? పోన్లే.... ఇక ఆ విషయం మాట్లాడదాం....రెండేళ్ళు నిండుతున్నాయికదా వాళ్ళల్లో ఏమన్నా పరివర్తన కల్గిందేమో అనుకున్నాను. ప్రపంచంలో రాక్షసత్వం కల్గిన మనుష్యులు కూడా వున్నారన్న విషయం మీ అత్తారు నిరూపిస్తున్నారు, అలాటి వాళ్ళుంటే యిన ఆడపిల్లలగతి అధోగతే. ఛీ....ఛీ.... వెళ్ళి చేసుకున్నంత పాపం మరింకోటి వుండదు"అంది నెమ్మదిగా సుజాత చేతిని తన చేతిలోకి తీసుకుంటూ....సుజాత కింక అక్కడ వుండబుద్ధి కాలేదు. ఇంకా వుంటే యింకా ఎవరేమంటారో అనిపించింది. అవలు తను ఎందుకు వచ్చావా అని బాధపడింది .... గీత అడిగినందుకు కాదు తను బాధపడడం. చుట్టూ వున్న అమ్మలక్కలంతా తనేదో వింత మృగమన్నట్లు చూస్తే బాధకాక మరేమిటి ఇంక వెళ్ళిపోతేనే గాని, మనసు కుదుటపడదు అనుకుని లేచింది సుజాత. "వెళ్తాను గీతా! ఇంకొసారి తీరుబడిగా వస్తాను పోనీ రేపు కాలేజీ నించివచ్చాక నువ్వే ఒకసారి రాకుడదూ. కాస్సేపు మాట్లాడుకుందాం" "వైపు వేస్తాను సుజ్జీ! ఎందుకంటే రేపు మా కేదో డిబేట వుంది. అది గనుక కేన్సిల్ అయితే కాలేజినించి నేరుగా మీ యింటికే వచ్చేస్తాను. నువ్వు నేనడగిన విషయం మర్చిపో .... ఏ విషయానికీ ఎక్కువగా బాధపడం మంచిదికాదు. జీవితంలో వున్న మలుపులు ఎన్నైనా తేవున్నాయో అన్నీ తిరగందే వరైన మార్గం కనబడదు. సరైన మార్గం కావాలంటే కొన్ని ముళ్ళు డొంకలు వెంటకూడా పడిస్తేకానీ ఆ మార్గం చేరలేము. కాబు ఏడుస్తున్నాడు. నేపోతాను. రేపు రావడానికి ప్రయత్నిస్తాలే," కవర్ అందిస్తూ అంది గీత....

సుజాత పేరంటాన్నుతప్పించుకుంటూ భయభయంగా అడుగులేస్తూ నడుస్తోంది "ఓ మజాతా! అత్తారింటి నించి ఎప్పుడొచ్చావు?- హాల్లో పదిమంది ముత్తైదువుల మధ్య కూర్చున్న ఓడి వయస్సు స్త్రీ సుజాతనుకదిగింది సుజాత శరీరం గడగడకట్టుకుపోయింది. భయంతో అందోళనతో బిగుసుకుపోయింది. ఎంత తప్పించుకు వెళ్ళిపోదామన్నా సుజాత ప్రయత్నం ఫలించలేదు. వెను తిరిగి చూడకుండా, ఆవిడ ప్రశ్నకు జవాబు చెప్పకుండా ఒక్కంగలో వీధిలోకి వచ్చి పడింది. "పాపం రెండేళ్ళయి పెళ్ళయినా అత్తారింటి మొహం ఎరుగదు. ఎందుకు చెడిందో ఏమిటో తెలియదు. అసలు విషయం పైకిరాలేదిప్పటివరకు ఈ రోజుల్లో పెళ్లి అయి రెండేళ్ళవరకు పుట్టింట్లో వుండేదెవరూ? ఈ అమ్మాయి మొహాన యీ రాపరాసిందికాని" ఏళ్ళై ఏళ్ళుపై బడ్డ ఓ ముత్తైదువు పక్కావిడతో అంటోంది "మీ కింకా తెలియదేమిటి వదినా? అయినా ఎలా తెలుస్తుంది. గుట్టుగా దాచిన విషయం అంతతోందరగా. నాకూ యీ మధ్యనే తెలిసింది. దాన్ని మొగుడు వదిలిపెట్టేశాడుట. దీనికేదో బబ్బనివంక పెట్టి మూడ్నిద్దర్ని పెళ్ళిచేస్తుండే రాంరాం చేసి దీన్ని పంపించేశారుట. మనలాంటి వాళ్ళకి విషయాలన్నీ తెలిసిపోతున్నాయని ఏవోవంకలు పెట్టి అసలు విషయం కప్పిపుస్తున్నారు వాళ్ళు. కాని చవకైతే అదే బజారు కొస్తుందిలెద్దురూ దానికి ఎంత నిక్కో చూశారా? ఎవరితోనూ మాట్లాడదు. వారు విస్తే ముత్యాలు రాలిపోతాయన్నట్లు. పాపం తమ్మగారు ఏదో అడిగిందిగదా! ఆవాజైనా చెప్పిందేమో చూశారా? ఎంత అతిశయమో!" బుగ్గలు నొక్కుకుంటి శారదమ్మ మెట్లు దిగుతున్న సుజాత చెవుల్లో పడింది లోపలి సంభాషణ. ఒక్కసారి కట్టలు త్రెంచుకుంది దుఃఖం గబగబా రోడ్డెక్కినడక సాగించింది.... కనుచూపుమేరలో దిశా కనబడలేదు దిశాకోసంచూస్తూ నడుస్తూ ఆలోచిస్తోంది సుజాత. ఆకాశంలో నక్షత్రాలు అప్పుడప్పుడే స్థావరం ఏర్పరచుకుంటున్నాయి. రోడ్డు మీద లైట్లు మిణుకు మిణుకుమంటున్నాయి. "వాళ్ళన్నదాన్లో తప్పులేదు కాకపోతే మనలోని దోషాన్ని యితరులు వేలెట్టి చూపిస్తూంటే బాధపడడం సహజం అందుకనే తన మనస్సు బాధపడ్తోంది నిజానికి వాళ్ళన్నది యథార్థమైన విషయమే కదా! తన జీవితం వక్రించింది. రెండు సంవత్సరాల క్రితంవరకు తను అదృష్టవంతురాలుగా, బుద్ధిమంతురాలుగానే పరిగణించబడుతోంది, ఈ రెండు సంవత్సరాల తన జీవితంలో అనుకోని మార్పును, బాధాకరమైన మార్పును తెచ్చాయి తన పెళ్ళికుదరడమే తన మరదృష్టానికి నాంది .... తన అదృష్ట రేఖ హఠాత్తుగా వక్రించింది. పెళ్ళి చూపులకు అతను....అతను.... తనకు కాబోయే భర్త వచ్చారు .... వాళ్ళ బామ్మ, చెల్లి అంతావచ్చారు! అందరికీ తను నచ్చింది.కట్నం పన్నెండు వేలుకూడా నచ్చింది. పెళ్ళి వైభవంగా జరిగింది. తను డాక్టర్ సుధాకర్ గారి శ్రీమతి అయింది. ఆ రోజు తనకి బాగా గుర్తు-పెళ్ళయిన మర్నాడు మూడ్నిద్దర్లకు తనతోపాటు పిన్ని చిన్నత్తయ్యా,చిన్నన్నయ్యా వచ్చారు. ఎంతో సరళాగా, ఉపారుగా గడిచింది ప్రయాణం. సుధాకర్ గారి హాస్యసంభాషణలకు తను కడుపుబ్బేట్టు నవ్వింది.... అటువంటి భర్తను పొందినందుకు గర్వించిందికూడా! సుధాకర్ గారింటికి వెళ్ళిన మర్నాడు తన అన్నయ్య, పిన్ని అంతా తమ కని యిచ్చిన గదిలో కూర్చుని ఏదో పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. ఇంతలో ఆయన, ఆయన చెల్లెలు మాధురి తుఫాను గాలిలా విసురుగా తమ గదిలో ప్రవేశించారు. హఠాత్తుగా వాళ్ళు గదిలోకి రాంగానే తనూ పిన్నీ అంతా గబుక్కున లేచి నిలబడ్డారు. అన్నయ్య ఏదో మాట్లాడబోతూండగా సుధాకర్ అన్నయ్యతో తనకేసి పరిశీ-- చూస్తూ అన్నారు- "మీ చెల్లెల్ని యిలా నా ముందుకు తీసుకురండి." సంభ్రమంగా ఆయనకేసిచూస్తూ అన్నయ్య భయంతో కంపించి పోతున్నానని ఆయన ముందు నిలబెట్టాడు. వారు తన కళ్ళల్లోకి అదే పనిగా పరీక్షగా చూడడం మొదలెట్టారు. తను విపరీరంగా పిగ్గుపడి తలదించుకుంది. తనకంతా అమోమయంగా వుంది,అలా సిగ్గు పడితే బాగుండదు. ముందు అసలు విషయం తేలాలి. ఏదీ తలఎత్తండి"- సుధాకర్ అన్నాడు. తేలవలసిన విషయమేమిటో అర్థంకాని అన్నయ్య తనవి బుజ్జగిస్తూ అన్నాడు-తలెత్తు,మజీ బావగారి దగ్గర భయమెందుకు?" తను భయంభయంగానే వారి వైపు తలెత్తి చూసింది. వారు గుచ్చి గుచ్చి తన కళ్ల ల్లోకిచూస్తూ చెల్లెలితో అన్నారు."నువ్వన్నది నిజమే మాధురి. ఈమె కళ్లు మంచివికావు." తర్వాత అన్నకేసి తిరిగి కోపంగా మొహంపెట్టిచూసి గిరుక్కున వెనుతిరిగి గుమ్మంవరకు వెళ్ళి అక్కడ ఆగి అన్నారు." మీ చెల్లిలికళ్ళు మంచివికావు. అంటే జబ్బు కళ్ళన్నమాట. త్వరలో దృష్టి మాంద్యం వచ్చేస్తుంది. అంధురాలిగా మారకతోయేత్రీతో నేను జీవితాంతం మసలలేను. నాకీఅమ్మాయిని అంటగట్టి నా జీవితం నాశనంచేశారు. మీరంతా-మీరు... మీరు తీసుకువెళ్ళండి నాకీ అమ్మాయి అక్కర్లేదు.... ఇక జన్మలో ఆమె ముఖం నాకుచూపించకండి" జుట్టు వేళ్ళతో పీక్కుంటూ సుధాకర్ అక్కడ్నించివెళ్ళిపోయాడు. వింటున్న తను కొయ్యబారిపోయింది. తనుగుడ్డిదై పోతుందా.... తనకళ్లు మంచి వి కా వా? తనుగుడ్డిదై పోతుందా ....తను ఆయనకి వద్దా....? అంటే .... అమ్మో.... తననివదిలి పెట్టేసేటేతనభయంతో గడ్డకట్టుకుపోయింది....మనసంతాదుఃఖంతో నిండిపోయి అన్నయ్య వడిలోపడి కన్నీళ్ళింకిపోయేదాకా ఏడుస్తూనేవుంది. ఈహఠాత్పరిణామానికి పిన్ని అత్తయ్యా. వణికిపోతున్నారు. ఎవరికీ ఏంచేయాలో.... ఏం చేస్తే బాగుంటుందో తోచలేదు. మూడు ముళ్ళుపడి మూడు రోజులు కాలేదు. అప్పుడే ఎంతటివిపత్తు అనుకొని విధంగా వచ్చిపడింది ఆగదంతా శోకంలో మాతోపాటు మునిగిపోయి వుంది, కర్తవ్యం గోచరించక శిల్లా

(మిగతా 4 వ పేజీలో)

సరిహద్దుప్రాంతాలలో చిన్నపిల్లలకు సెల్యూట్ చేయడం నేర్పుతున్న ఒక జవాను

బాలలు-భావి సైనికులు

హిమాలయా పర్వత ప్రాంతాలలోని అగ్రిగామి ప్రాంతాలలో సైనిక శకటాలు వెడుతున్నప్పుడల్లా రోడ్డ ప్రక్కన ఆడుకొనే పిల్లలంతా ఒక్కసారి చప్పునలేచి నిలబడి అచ్చంగా సైనికులలాగా వందనం చేసి "జై హింద్" అని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తుంటారు. శకటాలలోని సైనికులు పిల్లలకు ప్రతి వందనం చేస్తారు. ప్రతిసారీ ఇటువంటి సన్నివేశంలో హృదయాలు స్పందిస్తాయి. భారత సైనికులకూ బాలలకూ మధ్య ఎంత ప్రగాఢమైన స్నేహసంబంధాలు ఏర్పడివాయో దీన్నిబట్టి అవగతం అవుతుంది దృఢంగా హత్తుకున్నా, మంచి ఆకర్షణీయమైన యానిఫారంలో తుపాకీతో కన్పించే సైనికుడు బాలల దృష్టిలో మహావీరుడు, పిల్లలంతా తామూ అలాంటి వీరులు కావాలని ఆశాంక్షిస్తూ, తీవ్రంగా అడుగులు వేస్తూ నడవడంలోనూ వందన సమర్పణలోనూ సైనికులను అనుసరిస్తూ ఉంటారు. అందువల్లనే వారు కన్పించగానే అంత హుందాగా వందనం చేస్తారీ బాలలు.

సైనికులకు వీరిని చూడగానే తమ పిల్లలు జ్ఞాపకం వస్తారు. చిరునవ్వులు ఆమాయకపు చూపులు ఎవర్ని అయినా ముగ్ధుల్నిచేస్తాయి. ఆకర్షిస్తాయి. అందులోనూ పిల్లలను ఇంటిదగ్గర విడిచిపెట్టి నెలల తరబడి మదూర ప్రాంతాలలో ఉండవలసి వచ్చినప్పుడు ఈఆకర్షణ మరీ ఎక్కువగా కన్పిస్తుంది. సైనికులహృదయాలు ఒక్కసారి ద్రవించినట్లు అవుతుంది. అందువల్లనే వారు ఈపిల్లలపట్ల ప్రేమాభిమానాలు ప్రదర్శించి తమపిల్లలనే అలా ఆదరించినట్లు భావించి తృప్తిపడతారు.

గతరెండువంవత్సరాలలోనైన్యాన్ని విస్తరించవేసి, సైన్యాలను శీఘ్రంగా ఒకచోటనుంచి మరొకచోటకు తరలించడం జరుగుతున్నప్పటి నుంచీ అగ్రగామి ప్రాంతాలలో బాలలకూ సైనికులకూ మధ్య అనుబంధాలు పెరిగాయి, వారి మధ్య సౌమనస్యం మరింత ప్రగాఢమైంది. సైనికుల క్రమశిక్షణ మూలంగా పిల్లలు ప్రభావితులయ్యారు. ఇదిగాక కొత్తగా కన్పించే వాటిని గురించి ఏమో తెలుసుకోవాలన్న బాలలకు సహజమైన ఆకాంక్ష ఇందుకు తోడైంది. అందువల్ల పిల్లలు అవకాశం దొరికినప్పుడల్లా సైనికులతో మాట్లాడుతుంటారు. సైనికులు కూడా వారి అమాయకపు మాటలువిని వింతోపొంచి కొద్ది నిముషాలపాటు వారి దగ్గర ఉండి వారి ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వెళుతుంటారు.

సైనిక శిబిరాల పరిసర ప్రాంతాలలో నివసించే పిల్లలకు వీరివల్ల ఇతర ప్రయోజనాలుకూడాకలుగుతున్నాయి. సైన్యంలో పనిచేసే డాక్టర్లు వీలు ఉన్నప్పుడల్లా ఈ పిల్లలకు వైద్య సహాయం అందజేస్తుంటారు. పారిశుద్ధ్యం కొరకు శిబిరాలలో జరిగే ఏర్పాట్లు ఆ ప్రాంతాల వారందరికీ ఆదర్శ ప్రాయంగా ఉంటాయి. సైనికోద్యోగుల పిల్లల కొరకు ఏర్పాటైన పాఠశాలలలో ఆపరిసర ప్రాంతాలకు చెందిన ఇతరుల పిల్లలను కూడా సామాన్యంగా చేర్చుకొంటూ ఉంటారు. అనేక సైనిక కేంద్రాలలో మన సైనికులు వీరవారి పిల్లలను పెంపకం తీసుకొని వారికి బది జీతంకట్టి విద్యాసౌకర్యం కల్పిస్తూ ఉంటారు. ఇటువంటి సిక్కాబ్యాలు మూలంగా సైనికులకూ పౌరజనులకూ మధ్య పూర్వంనుంచి ఉంటూ వస్తున్న స్నేహ సంబంధాలు మరింత దృఢతరం

(మిగతా 6వ పేజీలో)

నేఫాలో నవనాగరికతాంశాలు

నేఫా (ఈశాన్య సరిహద్దు ప్రాంతం) పై ఆధునిక వాగరకతా ప్రభావం క్రమేణా ప్రగాఢంగా ప్రసారమవుతోంది.

కొండలూ అడవులతోకూడిన యీ ప్రాంతంలో ప్రజలకు భూమాత కటాక్షం స్వల్పంగా మాత్రమే లభిస్తోంది. పేద్యానికి పనికి వచ్చే భూములు పరిమితి ఆతిస్వల్పం అవ్వల్ప భూమిని సైతం పాగుచేసి గింజలు పండించాలంటే ఎంతో శ్రమించాలి.

నేఫాలో భూములూ అడవులూ ప్రజల సమిష్టి ఆస్తి ఎండాకాలంలో వారంతా గుమిగూడి అక్కడ అడవులలో ఒక దానిని పరశురామప్రీతి చేసేవారు. చన్న చిన్న మొక్కలన్నీ మసి అయ్యేవి దగ్గలాని పెద్ద చెట్లను గొడ్డళ్ళతో పెకిలించి పారవేసేవారు. వాటిలో విత్తనాలు చల్లి పేద్యం చేసేవారు. ఈ భూములకు "ఝుమ్" భూములని. పేద్యమనీ అంటారు పెచ్చుగా వరసే పండించేవారు.

ఈ పేద్యాల పద్ధతిలో అనేక కష్టనష్టాలు పాగులాయకీ చేశారు. అందులో వరియిట్టి శిక్షణ పొందారు. అమూల్యమైన అటవీసంపద నాశనమైపోతోంది. భూసారం దెబ్బతింటుంది. అంతేకాదు. యీ 'ఝుమ్' భూములు అయిదునుంచి ఏడేళ్ళవరకూ మాత్రమే పేద్యానికి పనికివస్తాయి. ఆ తరువాత ప్రజలు మరో 'ఝుమ్' భూమిని ఏర్పాటు చేసుకోవలసిందే.

ఇటీవలివరకూ, నేఫా ప్రజలకు కాడ్డతో పేద్యం చేయడం తెలియనే తెలియదు. కాని నేటి పరిస్థితి వేరు.

చదును భూములున్న ప్రాంతాలలో వాటిని పాగుకు లాయకీ చేసి వరివంటలు పండిస్తున్నారు. వాగళ్ళతో భూములు దున్నే పద్ధతిని ప్రవేశపెట్టారు. కొత్త పనిముట్లనూ, పేద్యపు పాధనాలనూ వాడుతున్నారు. మేలిరకం విత్తనాలు తున్నారు. బంగాళా దుంపలు, యితర కూరగాయలు కూడా పండిస్తున్నారు కొత్తగా కల్పించిన చిన్నతరహా నీటి వనరుల ధర్మమాఅని సాలుకు రెండు పంటలు పండుతున్నాయి.

ఇంతవరకూ 36వేల ఎకరాలభూమిని 91 మంగి గ్రామీణ వ్యవసాయదార్లు వంట విస్తృతి పెంచు. ఈ భూముల ద్వారా అదికాహారోత్పత్తి 13 వేల టన్నులుండగలదని అంచనా. కొండ వాగులనుంచి ఈ భూములకు నీరు లభిస్తోంది. ఇంతవరకూ 18వేల ఎకరాల భూమికి పేద్యపునీటి సౌకర్యం కల్పించబడింది.

రెండేళ్ళ క్రితం పచ్చి ఎరువుల ఉత్పత్తి కార్యక్రమం ప్రారంభించారు వివిధ రకాల పచ్చి ఎరువులను వాడుక చేయడం ఫలితంగా వ్యవసాయ భూముల దిగుబడి హెచ్చింది.

రైతులు మేలిరకం వ్యవసాయ పనిముట్లను వాడుక చేస్తున్నారు. ఇంతవరకూ రూ. 472 000 ల విలువైన వ్యవసాయ పనిముట్లనూ, సాధనాలనూ లోక ధరకు రైతులకు సరఫరాచేశారు.

మేలిరకం విత్తనాల ఉత్పత్తికోసం నేఫాలో వివిధ ప్రాంతాలలో తొమ్మిది వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పారు. మేలిరకం పేద్యపు పద్ధతులలో రైతులకు శిక్షణ యిస్తున్నారు. ఇంతవరకూ 91 మంగి గ్రామీణ వ్యవసాయదార్లు

"భూమి తిరుగుతూనే ఉంది"

స్త్రీవాకి నిండా పది సంవత్సరాలైనా నిండలేదు కాని బుద్ధి మాత్రం కొంచెం పెరిగింది. మాతృహీనులైనప్రాణిక అందరిలాగే, నీనాకి కూడా పెద్దతనం వచ్చింది. వయస్సు తక్కువయినా అందుకే కొంచెం దూరాన పడుకొని ఉన్న తమ్ముడు మూలుగుతున్నట్లు వినిపించగానే నిశ్శబ్దంగాలేచింది. ఒక్క క్షణం భయం భయంగా చుట్టూచూచి అతని దగ్గరకు వెళ్ళికూర్చుంది.

అది అర్ధరాత్రి. చంద్రు డెప్పుడో అస్తమించాడు. ఆ గాఢాంధకారంతో కూడ కొంచెందూరాన నిద్ర పోతున్న నీనాపినతల్లి కట్టుకున్న మల్లె పువ్వుల్లాంటిబట్టలు. చీకటిలో శ్మశానంలోని నిప్పుకణాల్లాగా మెరుస్తున్నాయి. ఆ మెరుపులే నీనా పసిగుండెల్లోకలుక్కుమంటున్నాయి. ఎలాగో దుఃఖాన్ని అదుపుకుని మెల్లగా పిల్చింది. "కమల్.. బాబూ....కమల్"

కమల్ కి ఎనిమిదోయేడు నడుస్తోంది అతని చిన్న మంచంమీద ఒక చిరుగుల బొంతపరిచిఉంది. వాళ్ళు పొట్ట లోముడుచుకుని చేతులతో నోరు గట్టిగా

హిందీమూలం
శ్రీ విష్ణు ప్రభాకర్
అనువాదం
డి. వెంకట్రామయ్య

మూసుకునిఉన్నాడు కమల్. అయినా ఆ నీరవ నిశీథిలో అతని వెక్కిళ్ళు వినిపిస్తూనేఉన్నాయి. అక్క పిలుపుకి సమాధానమేమి ఇవ్వలేదు నీనాకూడా మరోసారి పిలిచేందుకు సాహసించ లేక, నిశ్శబ్దంగా తమ్ముణ్ణి నిముడుతూ కూర్చున్నది. కొన్ని క్షణాలు గడిచాయి. తమ్ముడితల ఒళ్ళోకి తీసుకుంది నీనా అమె కన్నీటిబొట్లు కమల్ ముఖంపై పడ్డాయి కమల్ కళ్ళు మూసుకునే "అక్కా?" అన్నాడు.

నీనా ఉలిక్కిపడి. "నిద్రపోబాబూ" అంది.

"నిద్ర రావడంలేదే అక్కా.... అక్కా నాన్న ఎప్పుడొస్తాడే! నాన్నదగ్గరికి వెళ్ళిపోదాంపద"

"నాన్న....!"

"అవునక్కా"! నాన్నదగ్గరికిపోదాం పద ఇవ్వాళ పిన్ని నన్ను కొట్టింది. ప్రదీప్ గ్లాసుపగలగొడితే నన్ను చావగొట్టిందిపిన్ని. ఇక్కడ్నించి పోదాం పద"

కమల్ ఏడ స్తాడేమో ననేభయంతో అతనినోటిని తననోటితోమూసి గట్టిగా గుండెలకు హత్తుకుని అక్కడే పడుకొంది నీనా ఏమీ మాట్లాడలేదు కాని కమల్ మాత్రం ఆగలేదు. "అక్కా! ఇవాళ మనకి పిన్ని చద్ది అన్నం పెట్టింది హాల్వా అంతా ప్రదీప్ కే పెట్టింది. మనకేమీ పెట్టలేదు. మరేమో మధ్యాహ్నం మనం పిన్ని గదిలోకి వెళ్ళితిట్టి వెళ్ళగొట్టింది. అక్కా అక్కడికి మనసెందుకు రానివ్వదు? అక్కా నువ్వు స్కూల్ నుంచి తొందరగా వస్తుందు, అక్కా, నాన్నని జైల్లోఎందుకు పెట్టారే? అక్కడ నాన్నకి అన్నమేవరు పెడ్తారు? మనమక్కడే ఎందుకు ఉండకూడదు? ప్రదీప్ మీనాన్న దొంగఅంటున్నాడు.

అప్పటివరకు తన్ను తాను మోసగించుకుంటున్ననీ నా ఇక ఉండబట్టలేక బిగ్గరగా, "ప్రదీప్ చెప్పింది అబద్ధం బాబూ" అంది.

తన స్వరానికి తానే ఉలికిపడి గడగడలాడ పాగింది నీనా. కమల్ ని ఒక్కసారిగా మంచంమీదికి వదిలేసింది. తన అక్క వణుకుతున్న వేగతి తెలుసుకున్నాడు కమల్. బంగారుగా అడిగాడు. "అక్కా! అక్కా! ఏమిటే? జ్వరం వచ్చిందా?"

"హుమ్! మాట్లాడకు పిన్నివంస్తోది నిజంగానే ఎవరో గబగబా వారి దగ్గరికొచ్చి గద్దించి అడుగుతున్నారు.

"ఏమిటి? ఏమిటే నీనా?.... ఏమిటా కమల్ ?....ఓహో! తమ్ముడు గారాల పోతున్నాడు! నీనా! నువ్విక్కడికెందు కొచ్చావ్ ?....

మాట్లాడవేమే ? .... ఓహో! పాపం గాఢ నిద్రలోనే ఉన్నారు. ఇప్పటికాలా నన్ను తిట్టుకుంటూనే ఉన్నారు. నాకు తెలియ వనుకున్నారా మీ వేషాలు.... హారిదేవుడా!.... అక్కా! నీకే నువ్వు హాయిగా చచ్చిస్వర్గాన ఉన్నావు నన్ను మాత్రం ఈ నరకంలో వదిలి పోయావు

ఇంతలో బంగారువద్దూ బాబాయి లేచి కూర్చున్నాడు "ఏమిటే అరి? ఏమైంది.?"

"నా తలకాయ! ఇంకేముంది? ఇద్దరు పారిపోవడానికి ప్లాన్ వేస్తున్నారు" "ఎవరు? నీనా-కమల్? ఏమీ మూటగట్టుకోలేదుగదా? వీరుబా బాళం చెవి ఉందా? రాత్రే ఐదువందలు తెచ్చి దాచాను. మాట్లాడవేమే? ఏమే నీనా? డబ్బు ఎక్కడుంది?"

అట్లా అరుస్తూనే బాబాయి అక్కడికి వచ్చాడు. ఆ అక్క- తమ్ముళ్ళిద్దరూ ఒకరి నొకరు పెనవేసుకుని, కాళ్ళు ముడుచుకుని కళ్ళు మూసుకుని, కదలకుండా పడి ఉన్నారు మంచంమీద పిన్ని అంది. "ఏమో ఏమేమి వేషాలు పోతేయేవారో నాకు సమయానికి మెలకువ వచ్చింది."

నీ నాను గట్టిగా పట్టుకుని ఒక్కొక్కపారిగా పైకి లేపింది. "వదనీ మంచం మీదికి! మళ్ళీ ఇద్దరూ ఒకవోటికి చేరారో జాగ్రత్త!" తండ్రి వెళ్ళి విశ్రాంతిగా తైల్లో కూర్చున్నాడు. తిప్పలేమ్మో నాకొచ్చి పడ్డాయి. చేరదియ్యకపోతే లోకం నా మొహాన తుపుక్కున ఉమ్మేస్తుంది. అక్క బిడ్డలాయెను కాని మాటలనే నా కళ్ళకేం తెలుస్తుంది? ఇక్కడ బంగారవు గనులేమీలేవు. ఎంత ఖర్చు! చదువు కెంత డబ్బు అవుతోంది పిల్లలకి పెద్దవాళ్ళకంటె ఎక్కువే ఖరవుతుంది."

డబ్బు పోలేదు. అందుచేత బాబాయికి సంతోషంగా ఉంది. మంచంమీద కూర్చుంటూ అన్నాడు, "నేను చెప్తూనే ఉన్నాను. నువ్వే...."

"చాల్లే ఇక మీరూరుకోండి. ఏం చేసేది. అక్క బిడ్డలైరి" "అవును మరి! అక్క బిడ్డలు మీ బావగారికేమే అంచం కాంవనివచ్చింది. అదైనా ఎంత ఇరవై రూపాయలు! అది కూడా తీసుకున్నాడా అంటే అదీ లేదు. అక్కడే దొరికి పోయాడు. హాయ్. రాత్రి నేను ఐదువందల తెల్పాను.ఎవడైనా దుఃఖపు చెయ్యగలడేమో చెయ్యకపోను" "అయ్యో రాత! అంత తెలిసే ఉంటే, ఇంకా లేని రేముంది? ఇంకా గుమాస్తాగానే ఎందుకుండే

విధిలిఖితం

(శివ పేజీ తరువాయి)

కూర్చున్నారు అంతా! ఇంతలో తన అత్తమామలు తమ గదిలోకి వచ్చారు. "మాకు కలియని విధంగా మిమ్మల్ని మోసం చేశారు. గుడ్డిపిల్లను అంటగట్టారు. అశుభం శుభం తెలియని మా అబ్బాయికి గుడ్డిదాన్ని అంటగట్టి వాడి నిండు జీవితం బాగుపరం చేశారు ఈ పెళ్ళి జరిగినా పర్యవసానం లేదు. యిప్పుడు మించిపోయిందీ లేదు....యిప్పటికైనా తెలుసుకున్నా....యింక వినండి....మీపిల్ల యిక మా గడప త్రొక్కడానికి వీల్లేదు.... అర్హత లేదు కూడా! మా వాడితో సంబంధం వుండబోదు కూడా! అంటే యిక మా వాడికీ మీపిల్లకు సవిధంగాను సంబంధ బాంధవ్యం వుండదు. తత్తక్షణం మీ అమ్మాయిని తీసుకుని మర్యాదగా వెళ్ళిపోండి" గొంతుచించుకుని అరిచి యిద్దరూ వెళ్ళిపోయారు. మారేళ్ళ వంట మూడు రోజులు కాకుండా భగ్నమైపోతోంది.... చూస్తూ ఎలా వూరుకుంటాం? అన్నయ్యా. పిన్ని. అత్తయ్యల పలవాపై తమ తెగించి వారి గదిలోకి వెళ్ళి ప్రతిమిలాడింది. కాని వారు కన్నెత్తి తనవేపు చూడలేదు. పన్నెత్తి ఏలుకరించలేదు. గోడవైపు తిరిగి కళ్ళు మూసుకుని పడుకున్నారు. ఇక చేసేదేమీలేక, ఏం మాట్లాడి నా ఆబాబురాదని తెలిశాక, తను ఏడుస్తూ బయటకు వచ్చేసింది. గుండెలు ద్రద్దలయిపోయే దుఃఖంలో లేనిపోని కళంకాన్ని కల్తివి వేసుకుని జీవచ్ఛవాల్లా అత్రాత్రే యింటికి చేరారు తాము. అంతా విన్న అమ్మ వాన్నా పిచ్చెక్కినట్లయిపోయారు. ఒక్కగా నొక్క కూతురి జీవితం యీ విధంగా మంట గలిసిపోతోంటే పిచ్చికాక మరేమిటి? ఏలాగు తమ గ్రుడ్డివైపే కదా యీ వింతా భరించేందుకు? మూడు పువ్వులు ఆరు కాయలుగా గడిచిపోతుందనుకున్న తమ వైవాహిక జీవితం మూడో రోజునే తెగిపోతుందని అనుకోనిమమ్మా. వాన్న చిన్న పిల్లల్లా విలపించారు. వాన్న పదేపదే "నీజీవితం నాశనం చేశావే మజ్జీ" అని ఏడిచేవారు అమ్మ పదేపదే పిచ్చిది అసమానం తన జీవితం తన ప్రతుకు యిలా అయిపోయిందుకు ఏడుస్తూనే వుంటుంది. తను దుఃఖాన్నంతటిని గుండెల్లోదాచుకుని నిర్లిప్తంగా వుండిపోతుంది....ఏ పని మీద శ్యాపవుండదు....ఎక్కడికీ. వెళ్ళబుద్ధి కాదు....పరదాగా వుండామనిపించదు. జీవితమంటే రోతగా అనిపిస్తోంది.... మూడునిద్దర్ల మంచీ తను వచ్చేశాకా కొంత కాలం ఉల్లాసంగా వూరుకున్నారు. అయిదారు నెల్లయినా అంతా అడగడమే...."మజాత ఎప్పుడు అత్తారింటికి పెళ్తుందండీ" అని వాన్నా. అమ్మా. అందరికీ ఏదో పాకు చెప్పారు. నెలా రెండు నెలలా? రెండేళ్ళు....తప్పుట్టిన్లోవుండి. అందరికీ అనుమానం వచ్చిందంటే బాగుండదు? ఎంత కాలం యిలా అబద్ధంచెప్పి నిజాన్ని కప్పిపుచ్చగలదు? ఎప్పటికైనా నిజం బయటపడక పోతుందా? యిక ఎప్పటికీ అయినిటికి వళ్ళని వంగతి అందరిని తెలిసిపోతేనా తలెత్తుకుతిరగలదా? ఆయన చదువుకున్నవారు, సంస్కార హృదయంతో తన్ని అర్థంచేసుకోలేకపోయారు. కళ్ళల్లో ఏ దోషంలేని తనికి లేనిపోనిబ్బు అంటగట్టారు, అసలు ఎప్పటికైనా ఆయన మారతాడా? లేక అతలిదండ్రుల మాటలతో అలాగే ఉండిపోతాడా? పసాపలు చేసిందని తనకీశిక్ష? మోడువారిన తన జీవనవృక్షం ఎప్పటికైనా చిగురించగలదా? ఇప్పటికి రెండుసార్లు పైగా వాన్న వెళ్ళి ప్రతిమాలి వచ్చారు. వాళ్ళని కాని వాళ్ళల్లో ఏమార్పూలేదు. పైగా యితరత్రా ఆయనకు సంబంధాలు చూస్తున్నట్లు వినికైంది అది విన్న దగ్గర్నుంచి తనకి నిద్రిట. వెర్రెత్తిపోతోంది. అది నిజమైతే తను జీవించగలదా? తన గుండెలు ద్రద్దలై పోవూ? తనేం చేయాలి యీ పరిస్థితిలో? తను చెయ్యవలసిందేమిటి? ఈ మనోవ్యధ మండి తను బయటపడగలదా?" అలోచిస్తూనడుస్తూ యిల్లుచేరింది. మజాత హఠాత్తుగా ఆరోజు తన తండ్రి అకస్మాత్తుగా అయినను, వాళ్ళ తండ్రిని ప్రతిమాలి వాపసరానికి వెళ్ళినట్లు గుర్తుకొచ్చింది.మజాతలోపల ఆశ్చర్యత్తగా చిగురించింది, మనసంతా ఒక విధమైన సంతోషంతో నిండిపోయింది. "వాన్న వాళ్ళమటప్పిస్తే....తన జీవితం బాగుపడితే....యిని సంభవించగలదా తన జీవితంలో ? అంత ఆనందం తను భరించగలదా? భగవాన్! ఆనందభాన్ని సంతభగంగాచేయడం కూడానితెత్తుల్లోనేవుంది. కాదనవనే నమ్ముతున్నాను," అనుకుంటూ లోపలకు నడించింది మజాత. ఆశ ఆ. వేది మానవులపాలిటివరం వంటిది. ఆ ఆశేలేని నాడు మానవుడు జీవించడం కూడా దుర్లభమైపోతుంది దుర్లభం. దుర్గమము అయిన జీవితం భరించడం, అనుభవించడం కష్టతరం. అందుకని కొత్త ఆశలుమానవుడు అనుక్షణం హృదయాంతరాలలో నింపుకుంటూనే వుండాలి తప్పదు.

హాల్లోట్యూబ్‌లైట్ తెల్లని వెన్నెల్లాటి శాంతిని విరజిమ్ముతోంది కుర్చీలో కూర్చుని భగవద్గీత చదువుతున్న సుభద్రమ్మ అడుగుల చప్పుడువిని తలెత్తి చూసింది లోపలికివస్తున్న మజాత కనపడింది. మజాత బుగ్గలమీద కన్నీటి లారికలు స్పష్టంగా కనిపించాయి అప్పటివరకు వీడిచినట్లు నిదర్శనంగా మొహంమత్తా మలినంగా కనిపించింది "ఏదో జరిగింది" అనుకుంటి సుభద్రమ్మ ఏమిటని అడిగితే మరి త దుఃఖపడుతుంది తప్ప జవాబు చెప్పదు....అడగకుండా చూరుకుంటేనేవయం అనుకుంటూ అంది. "చేరంటం బాగా జరిగిందా మజ్జీ! చాలా మంది వచ్చారా?" మజాత తలెత్తి తల్లివేపు చెర్రిగాచూసి తిరిగి తలవంచుకుంది "బాగానే జరిగింది, పొడిగా జవాబిచ్చి గబగబా లోపలికి వెళ్ళిపోయి బట్టలుమార్చుకుని భోజనానికి కూచుంది మజాత.కంచంలో అన్నీ వడ్డించి మజాతకోసం చూస్తూ కూర్చుంది సుభద్రమ్మ, భోజనంచేస్తున్న కూతుర్నిచూస్తూ ఆలోచిస్తోంది సుభద్రమ్మ.

"దీని యీడుబాళ్ళంతా ఆనందంగా చిలకాగోరింకల్లా శాపురాలు చేసుకుంటూంటే దీని రాతయిలావుంది. ఏ అవసరములేకుండాగుడ్డిదిఅనేలా పాల్ని అంటగట్టి దీన్ని విడిచిపెట్టేశారు వాళ్ళు. వళ్లా మెరిపిపోయే అకళ్ళని చూసే తనెవ్వడూ మురిసిపోయేది తనకంత అందంగా కనుపించే కళ్ళు వాళ్ళకెందుకలా కనుపించాయి? ఎంతమంది డాక్టర్లకు చూపించినా ఏదోషములేదు కళ్ళకి అని చెప్పారు. ....అలా అని వాళ్ళకు ఎన్ని పుత్తరాలు రాసినా సరే మిరాఅన్నారు. లేకలేకపుట్టిన ఒక్కగానొక్క ఆడపిల్ల తనకు అది పుట్టిం దగ్గర్నుంచే యింట్లో అమ్మీ కే విశాండ విస్తోంది అజాధిశార్లు కాకపోయినా అమాత్రం డబ్బులిక్కా శాము సుజాతకు గొప్ప సంబంధం చేయాలని ఆశపడడం తప్పు కాదుకదా? ఎన్ని సంబంధాలు చూసి వదులుకుని ఆఖరికి యీసంబంధం నిశ్చయించుకుంటే యిదే యిలా పేడతక్కెడలాంటి సంబంధమైపోయిందేం? నవ్వుతూ, ఆనందంగా తిరగవలసిన ఒక్కగా నొక్కకూతురు యిలా దుఃఖంతో కమిలిపోతోంటే.... తను ఎలా భరించగలదు? ఏ విధంగా దాని బాధతీసివేయగలదు? చూసి చూసి మళ్ళతొంకలో యిరికించబడింది దాని జీవితం....దాన్ని ఎలా బయటకు తియాలి? అన్నంతినదు, పరదాగా తిరగదు: నవ్వుతూ మాట్లాడదు....ఓనినిమాలకు, షికార్లకు వెళ్ళదు. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ అలా దిగాలుగా కూర్చుంటుంది గదిలో దాన్ని చూసి ఏడవడం మినహా తనేం చేయగలదు. భగవంతుడ్ని ప్రార్థించడం తప్ప తనేం చేయలేదు.''

"అమ్మా" మజాత పిలిచింది.

ఉలిక్కిపడి ఆలోచనల నుంచి తేరుకుని కూతురుకేసిచూసింది సుభద్రమ్మ "ఏమ్మా! ఏం కావాలి?"

"వాన్నఎప్పుడు వస్తారు?"

ఎదురా ప్రశ్నవేసేదో తెలియక తికమకపడింది సుభద్రమ్మ "రేపు పాయంత్రాని కల్లా వస్తానన్నారు." "ఉహు" నిట్టూర్చింది సుజాత—"ఏం ఎందుకలా అడిగావు? వాన్నతో పనేమైనావుందా వీకు"నిదానంగా కూతురు వేపు చూసింది సుభద్రమ్మ.

తల్లివేపు ఓమారు తలెత్తి చూసింది సుజాత. "యీ విడకు ప్రేమ వంచిపెట్టడంతప్ప బాధల్ని సహించేశక్తి లేదనుకున్నాను. నా ఊపిరి నిజమైనగాలి కాదు," అనుకుంటూ చేత్తో కంచంలో గీతలు గీస్తూ అంది సుజాత "వాళ్ళు యీసారి ఒప్పుకుంటారని అనుకుంటున్నావా అమ్మానువ్వు?" బెదురుగా భంగారుగా కూతురుకేసి చూసింది. సుభద్రమ్మ సుజాత మొహంలో ఏ భావం చదవలేకపోయింది ఆవిడ. ఎందుకలా అడిగిందో. ఆశళతో అడిగింది. నిరాశపడుతూ అడిగింతో అర్థంకాకలైంది సుభద్రమ్మ—ఏమైనా దానికి తను జవాబు చెప్పాలి—అది ఆశాజనకంగా వే వుంటే మంచిది. "ఎందుకు ఒప్పుకోరు మజ్జీ! వాళ్ళు ఒప్పుకుంటారనే నేను అనుకుంటున్నాను. ఎందుకంటావా నిన్నాకూడా ఆకళ్ళు డాక్టర్రుకు చూపించారు మీ వాన్న. అయనేదో గొప్ప డాక్టరుట—నీ కళ్ళకు దోషమేమీలేదని ఆయన కాయితం రాసిచ్చాడట. మీ వాన్నగారు ఆ కాయితం పుచ్చుకునే కదా అక్కడికి ఆగారెళ్ళారు. ఆ కాయితం చూసైనా యీ సారి ఎందుకు ఒప్పుకోరో చూద్దాం—చంద్రబింబంలాంటి నీ మొహానికి ఆ కళ్లేకదా అంత అందాన్నిస్తున్నాయి. అసలా వంకపెట్టేవాళ్ళు గుడ్డివాళ్ళు—నువ్వేం బెంగపెట్టుకోకు వాళ్ళకాళ్ళు పట్టుకైనా సరే యీ సారివని వాన్న కూలం చేసుకు వసావన్నారు మీనాన్నగారు అంతాసవ్యంగాసాగుతుంది.తల్లి మాటవిని నిరాశతోకూడినచిరునవ్వునవ్విన కంచంలో చేయి కడుక్కుని బయటకు వెళ్ళిపోయింది సుజాత. మనసులో ఆ రోజు తనమామగారు అన్నమాటలు మెదులుతున్నాయి.

"యీ పిల్ల యిక మాగడప త్రొక్కడానికివీల్లేదు....ఇకమావాడికీ మీఅమ్మాయికీ ఏ విధమైనసంబంధంవుండబోదు.... వుండదు." బాధతో మంచంమీద వాలిపోయిందిసుజాత. వంటింట్లోభోంచేస్తున్న సుభద్రమ్మ "దీని కాపురం పరిచెయ్యి భగవాన్ అంటూ దణ్ణం పెట్టింది భగవంతుడికి కనుపించని భగవంతుడు ఆమె మొర ఆలకిస్తే.....

* * *

మెట్లెక్కివస్తున్న గీత సుజాతని నవ్వుతూ పలుకరించింది. సుజాత "యీవాళ వర్షం ధర్మమా అని మాడిశెట్ శాన్సిల్"యింది. లేకపోతేచక్కే దాన్ని ఆసోదివిస్లేక. యిప్పుడుయింటికి వెళ్ళివాపసేచేమీలేదని యిటు దారి పట్టించాను. ముందు కాస్త పేడి కాఫీ యిచ్చావంటే నీకు బోలెడుపుణ్యం వస్తుందిసుజ్జీ!" కుర్చీలో కూర్చుంటూ అంది గీత. గీత మాటలువిని చిన్నగా నవ్వి లోపలకు వెళ్ళి కాఫీ తీసుకువచ్చి గీతకో కప్పుయిచ్చి తనొకటి తీసుకుంది. సుజాత. బయట వర్షం చిటపట శబ్దం వినిపిస్తూనేవుంది. మధ్య మధ్యలో వురుములు భీకరంగా గర్జిస్తున్నాయి. వర్షంతో కూడిన యీ దురుగాలి రివ్వుమంటూ కిటికీలోంచి దూసుకువస్తోంది. ఎగిరిపోతున్న పమిటను నిండుగా మెడచుట్టూ లాక్కుని కప్పుకుంటూ అంది "నేనిప్పుడు వెళ్ళకపోతే ఎలా? ఇంకా చీకటి పడకముందే వెళ్ళిపోతాను. ఈ వర్షం ఆగితే." "ఆగేదా ఏమిటి? ఇప్పుడు వెళ్ళకపోతే ఎప్పుడు వెళ్ళగలవు? ఇంకా ఎంతసేపు వుంటుందనుకుంటావు? ఇంకా గంటసేపు వుంటుంది నేనేం అనుకోకు ఇంకో గంట వుండి నేవెళ్ళిపోతాను. యీ లోపల ఎవైనా కాబుర్లు చెప్పుకుందాం."

"ఎం చెప్పుకుందాం "

గీత చుట్టూ పరికించిచూసి ఆదిసుజాత గదిలోకి వచ్చిన గ్రహించింది. అది వాళ్ళ వాన్నగారిగది అయిన సర్వేశాల్లోనూ నీకి ఆయనకేమన్నా వ్యక్తిత్వం వుంటే కదా! ఆయనవ్యక్తిత్వం తల్లిదండ్రుల దాటున మరుగుపడిపోయింది. సర్వాదయం కలవాళ్ళలో పరివర్తనకలిగొచ్చుకాని మూర్ఖుల్లో పరివర్తన....అదేన్నటికీకానివిని" విరక్తి జవకంగా వున్న సుజాత మాటలకు గీత గజగజ వణికిపోతుంది గీత అంతరాత్మ ఏదోకీడుపు శంకిస్తోంది.

"సుజాతా-నువ్వేమిటి యీవాళకొత్తగా మాట్లాడ్తున్నావు? నీ మాటల్నిచూస్తే వాకేదో భయంగా వుంది" సుజాత భుజాలు పట్టుకుని వూపుతూ అంది గీత

"ఏలా మాట్లాడుతున్నాలు?"సుజాత కళ్ళల్లో నిరాశ నాన్యం చేస్తోంది.

"ఏదో విరక్తిగా మాట్లాడుతున్నావు అంత విరక్తి కలగడానికి కారణం?"

"విరక్తి" నవ్వింది సుజాత"నీకుచెప్పినదే మిటప్పుడు"?

"నువ్వేం చెప్పావ్? వాళ్ళు మారలేదని చెప్పావు. వాళ్ళు....అంటే మీ అత్తగారు,మామగారు మారకపోయినా నువు బాధ పడవలసిన పనిలేదు-నీ భర్త.... ఆయనలో పరివర్తన ఆశించు మనుషుల్లో పరివర్తన కాలమే తెస్తుంది కాలాన్నిబట్టి మనుష్యులు మారకతప్పదు.... కనుక మీవారిలో పరివర్తన కలుగుతుందని ఆశపడడం తప్పుకాదు. ఆయన కూడా మారకపోతే" మధ్యలో గీత మాటలు అడ్డుచేసి అంది సుజాత"

"మారకపోతే"

"సుధాకర్ గారుకూడా మారకపోతే కూడా నువు బాధపడద్దు.... నేను తేలిగ్గా బాధపడద్దు,అన్నా నువు బాధపడకుండా వుండకోవు....నిరాజమే-ఆయన నిన్నుత్యజించినట్లుగా భావించకమన్నే అసలు పెళ్ళి చేసుకొనేదనే భావంలో వుండిపో... అలా అనుకోవడం వీకు కొంత ధైర్యంగా వుంటుంది నేను యిలా చిన్నగా గేస్తున్నాను.... నువ్వేమి అనుకోకు సుజ్జీ.... నేను నా మనసులో విషయం చెబుతున్నాను—'పెళ్ళి' అనేతంతు స్త్రీ పురుషుల జీవితాల్లో ముఖ్యమైన సంఘటన. అది నేను ఒప్పుకుంటున్నాను. కాని అదే వివాహకారణంగా ఆ యిద్దరు వ్యక్తులూ సుఖంచక పోవడం నిరాబదులు నిండు జీవితాన్ని నిలువునా పట్టుదలతో జ్వాలల్లో కాలేసుకుంటుంటే ఆ వివాహానికి అర్థమేమిటి? అసలా పెళ్ళి జరగకలేదనుకుంటే తప్పేమిటి? తప్పులేదు" జరిగిన పొరపాటును పరిదిద్దుకుని నువ్వు గుండెదిటవు చేసుకుని ఆనంద దాయకమైన మార్గంలో పయనించాలి....నీవంతామం వెతుక్కోవడం నువుతప్పు చేస్తున్నట్టు కాదుకదా! వాళ్ళ తప్పు వాళ్ళకే ఎత్తి చూపించాలి, నీ సుఖజీవితాన్ని చూసి వాళ్ళు తమ పొరపాటు తెలుసుకుంటారు....అప్పుడే నీకు నిజమైన శాంతి లభిస్తుంది" నిరాసగా మొహంపెట్టి తన మనసులో భావాల్ని వ్యక్తంచేసింది గీత. గీత వుపన్యాసాన్నిశ్రద్ధగా వెప్ప వాల్సకుండా కూర్చుని వింది సుజాత. పిచ్చిది ,పెళ్ళి కాలేదు' అనుకుంటే మనసుకు వూరట కల్గుతుందని ఎంత సేలిగ్గా చెప్పింది.... అసు నిత్యం తన కళ్ళముందు నాట్యమాడే ఆయన రూపం తనకా భావన కల్గనిసుంచా? వైవాహిక తంతుకు చివ్నాంగా పవిత్రంగా మెరిసే యీమంగళసూత్రాలు అటువంటి భావనకు కాలీయ గలవా? .హూ.... కళ్ళముందు కనుపించే నిజాన్ని కప్పిపెట్టుకున్నా మనుకోవడం వట్టి భ్రమ.... మొదలు నరికిన చెట్టును తిరిగి పాతి బ్రతికించాలనుకుంటే అది బ్రతుకుతుందా? అలాగే అన్ని ఆనందాలకు దూరమైన తనకు ఆనంద దాయకమైన మార్గం ఏమిటి? వట్టిపిచ్చిగాని.... "ఏమిటాలోచిస్తున్నావు" గీతమాటాన్ని నిశ్శబ్దాన్ని ఛేదించింది,

"ఏంలేదు....గీత....నువన్నమాటలు ఆలోచిస్తున్నాను....నా సుఖాన్ని కోసం వెదుక్కోవడం తప్పుకాదన్నావ్? ఆ సుఖం. ఆనందం నాకు జీవితంలో లభ్యమయ్యేనికావు....నా కాలవళం ఏకాడో పోయింది."

నువ్వలా అంటే ఒప్పుకోను... నీకు చక్కని అవకాశాలున్నాయి నువు "ఊ" అనే నేనేచెప్పాటు చేస్తాను గీత ఆవేశంగా అంది.

"ఏమిటా అవకాశాలు" సుజాత వేళాకోళంగా కను బొమ్మ లెగరేసింది.

"నువు ఎలాగూ స్కూల్ ఫైనల్ పాసయ్యావు కదా? నువ్విప్పుడు కాలేజీలో చేరిపో మజ్జీ? ఎలాగో ఏడు పూర్తిచెయ్యి. చదవాలనుంటే పైకి చదవచ్చు. లేకపోతే ఉద్యోగంచేయచ్చు చదువులో పడితే నీకు చదువుకున్నా పలో కొంత విచారం మరుగు పడిపోతుంది. గోళ్ళు గిల్లుంటూ యింట్లో కూర్చునేకంటే, అస్తమానం వక్రించిన జీవితాన్ని గురించి బాధ పడేకంటే నేచెప్పిన మార్గం ఎన్నో రెట్లువయం. ఏమంటావ్?"

విన్న సుజాత కొయ్యలా బిగుసుకుపోయింది.... రెండు చేతుల్లోమా మొహం పెట్టుకుని ఏడ్వటం మొదలెట్టింది. గీత ఈ హఠాత్పరిణామానికి ఖంగారుపడి సుజాత దగ్గరకు పరుగెత్తింది తన మాటల మూలంగానే తను ఏడుస్తోందని అప్పటికి తోచింది గీతకు.... సమయం. సందర్భం లేని తన వాగుడుకు తన్నితనే లజ్జపొట్టుకుంది. నెమ్మదిగా సుజాత తలను పైకెత్తి అంది. "మజానన్ను క్షమించు నేనలాగే పిచ్చిగాబాగుకూనన్న సంగతి నీకు తెలుసుగా! యీ మాట్రానికే నువు ఏడిస్తే నేనేమైపోవాలి. యిలా నుంచి యిలా మాట్లాడను ఊపాటికి క్షమించు" సుజాతను బ్రతిమాలింది.

"నువు యిచ్చిన పలహారాలు నేనేమన కోలేదు గీతా .... నేనెప్పుడు చదువు ప్రారంభిస్తే లోకం నన్ను చూసి నవుతుంది....వేళాకోళం చేస్తుంది. చచ్చిన పామును చంపడమే సంఘర్షయం. ఏలోటూ లేకుండా తిరిగే వాళ్ళను సంఘం గౌరవిస్తుంది" జీవితంలో ఏలోటూ ఏర్పడినా వాళ్ళను హేళనగా వాళ్ళను మరింత కృంగిపోయేలా చేస్తుంది సంఘం....యిటువంటి కుళ్ళుకుట్రలతో నిండిన సమాజం పెళ్ళి అయినా నేను యిప్పుడు చదువుకున్నా నంటే యింకెంత హేళన చేస్తుందో! నా విషయం పూర్తిగాపైకి తెలియదు కాబట్టి నేనీ మాత్రమైనా జీవించ గల్గుతున్నాను .... లేకపోతే ఏనాడో...." సుజాత గొంతు గాద్గదికంగావుంది.

"పరదాగా గడువుదామని వచ్చి నిన్ను ఏడిపించి వెళ్తున్నాను....నే వన్న మాటలు మర్చిపో మజీ, నీ జీవితం మూడువువ్వులూ ఆరు. కాయలుగా సుఖవంతోపాలతో వర్ధిల్లాలని నేను భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను సుజాతా ఇక ఆ విషయాలు మర్చిపో.... రేపు పాయంత్రం మాయింటికిరా....యిద్దరం కలిసి పిక్చరుకెళ్ళి చాలా రోజులైంది.... వెళ్దాంరా! "గీత లేచించివెళ్ళబోతుంటే బయట కారు హారన్ గట్టిగా విన్పిస్తోంది....వర్షం తగ్గిందిగాని యింకా ఆకాశంనిండా దట్టంగా మబ్బులు కమ్ముకొనివున్నాయి. నల్లని కాటుక లాటి చీకటి చుట్టూ వ్యాపించింది మెట్లు దిగి సుజాతను మరిమరీ కమ్మని చెప్పి కార్లో కూర్చొంది గీత....కారు బురద రోడ్డులో బరువుగా పరుగు ప్రారంభించింది. గీత వెళ్ళిన వేపు చూసి ఏదో ఆలోచిస్తూ లోపలకు నడిచింది సుజాత. నడవలో క్రమ్ముకున్న మబ్బులు యింకా చెదరకుండా అలావేవున్నాయి

* * *

"బావగారూ! ఈ కాయితం పరీక్షించండి. మా వూరికి వచ్చిన పెద్దడాక్టరు మా సుజాతను పరీక్షచేసి యిచ్చిన కాగితం యిది, నిజానికిచానిలో ఏ లోపము లేదు. అది ఆడపిల్ల. మీరిలా అన్యాయంగా కళంకం ఆపాదించి దాన్ని కాదంటే దాని జీవితం ఏం కావాలి చెప్పండి? మనోవ్యధతో కృంగిపోతూ వూపిరలేని దానిలా మా కళ్ళముందు తిరుగుతున్నదాన్ని చూడలేక పోతున్నాం బావగారూ! నాకు ఒక్కగానొక్క ఆడపిల్ల, దాని జీవితమే యిలా అయిపోతే దాన్నికన్న మాకు కడుపు తరుక్కు పోతోంది- దాని నిండుజీవితం ఏ వంతోషం. సుఖం లేకుండా అలా నిరాశాగా గడిచిపోవల్సిందేనా? పెళ్ళి భర్తచేత తిరస్కరింప బడినదాన్ని సంఘం ఎలా చూస్తుందో మీకు తెలియదా బావగారూ? మీ అబ్బాయి మగవాడు కాబట్టిఅలాపట్టపట్టేవా.యింకో పెళ్ళి చేసుకున్నా సంఘం పార్టి మ్రుంది అదేపని భర్తచేత తిరస్కరింపబడిన ఆడదిచేస్తే సంఘం కాకిని పొడిచినట్టుపొడిచి ఆ పిల్ల జీవితాన్ని అంతం చేసుకునే దాకా ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఆడది అంటే అబల....అబాదిగా చెలామణి అవుతున్న ప్రచారంయిది— అబలలు పలలులుగా మారితా సంఘం హేళనకు గురికాకతప్పడంలేదు మీరేయిలామంకుపట్టి పట్టి కాదంటే యిక అబ్బాయి ఏమంటాడు? చదువుకున్న అల్లుడుగారు కూడా ఎందుకిలా ,పవర్తిస్తున్నారో నాకు అర్థంకావటంలేదు. నా చిట్టితల్లి యీ అవమానం భరించలేకపోతోంది యిలా దుఃఖాన్ని అది భరించలేదు మీరుకాదంటే నాచిట్టితల్లి నాకుకాకుండా పోతుంది. బావగారూ నాకుకాకుండా పోతుంది.... మీరు ఆడపిల్లల తండ్రేకదా— నన్నుఅర్థం చేసుకోండి నా తల్లిని తీసుకువచ్చి పలుకోండి." కళ్ళనీళ్ళతో సుజాత తండ్రి సీతారామయ్య సుధాకర్ తండ్రి జోగిరాజును బ్రతిమాలుతున్నాడు

జోగిరాజు సీతారామయ్యకేసి ఎర్రగా చూసాడు. చుట్టపొగ వదులుతూ ఆయన అందించిన కాయితాన్ని పరుస్తూ రెండుగాచించి లేచివెళ్ళి దూరంగా గిరవాటు వేసివచ్చి తిరిగి కుర్చీలోకూర్చున్నాడు.కళ్ళు క్రోధంతో చింతనిప్పుల్లా వెలిగిపోతున్నాయి. చుట్ట తీసి గిరవాటువేసి గొంతు సవరించుకున్నాడు జోగిరాజుగారు గంభీరంగా సీతారామయ్యకేసి చూస్తూ అన్నాడు" మీరిన్నిసార్లువచ్చి నన్ను ప్రతిమాలవనరంలేదు, నాది ఒకటేమాట, వెయ్యిసార్లు చెప్పడం నా అలవాటుకి విరుద్ధం నాకంతంలో ప్రాణముండగా అటువంటి పని జరగడానికి వీల్లేదు. చచ్చుచుచ్చుకాయితాలు తెచ్చినంతమాత్రాన నేనేదో భయపడతానుకోకండి.... నా మాట చాటి మావాడు ఏపని చేయడు. యిక మీరు వెళ్ళవచ్చు ఇంటికి వెళ్ళముందు" యింకో మాట చెప్పుతున్నాను. మీరు కూడాయికనాగడపతొక్కేందుకువీల్లేదు. అలా రావడమంటూ జరిగితే వీధిలోంచే పంపించగలను....జాగ్రత్త!ఎందుకొచ్చిన రభసకాదాలు.... చేసింది చాలక."

కన్నీళ్ళతో ఉత్తరీయంతడిసిపోతోంది. వాటిని తుడుచుకునే ప్రయత్నం చేయలేదు సీతారామయ్య.... జోగిరాజుగారి మాటలు ఆయన గుండెల్లో గునపాల్లా గుచ్చుకుంటున్నాయి.

"బావగారూ! మీరు దయచూపాలి అప్పుడు.... మీకాళ్లు పట్టుకుంటాను. మీ మేలు నేను జన్మలో మర్చిపోను బావగారూ.... నా పిల్ల దానిజీవితం ఇలాగే వుంటే నా మొగపిల్లలిద్దరూ పెళ్ళి వద్దంటున్నారు. దానిజీవితం బాగుపడితే వాళ్ళు పెళ్ళి వద్దంటున్నారు ఇటు ఒక్కగానొక్క కూతురు—అటు మొగపిల్లలు. నా పిల్లలిందరి జీవితాలు మోడు వారిపోతే నాబాధ ఎలావుంటుందో మీరు ఒక్కసారి వూహించుకోండి బావగారూ దాదాపు ఏడిచేశాడు సీతారామయ్య జోగిరాజుగారు కుర్చీలోంచి లేచాడు. కాంద్రించి తుపుక్కున వుమ్మేసి గిరుక్కున వెనుదిరిగి లోపలకు వెళ్ళిపోతూ అన్నాడు

"కనీసం కాం మాట్లాడ దల్చుకోలేదు" మీరు వెళ్ళండి అని లోపలకు వెళ్ళిపోయాడు ఆయన. ఆయన వెళ్ళిపోవడం చూసి సీతారామయ్య నిరాశగా వెనుదిరిగాడు. కన్నీళ్ళు చెంపలమీదుగా జారి కిందపడి చేలను తడిపేస్తున్నాయి. అయింటి నంతా కన్నీళ్ళతో పరికించి చూసి వీధిమెట్టుదిగి రోడ్డెక్కి నడక సాగించాడు సీతారామయ్య. ఆయన మెదడు పిచ్చి పిచ్చి ఆలోచనలతో వేడెక్కిపోతోంది.

"యిప్పుడు తనే మొహం పెట్టుకుని యింటికి వెళ్ళడం? కొండంత ఆశతో ఎదురు వచ్చే సుజాతకి తనేమని సమాధానం చెప్పాలి? తనుచెప్పే విషయాలకు అది తట్టుకోగలదా? యిప టికే మనోవేదనతో కృంగిపోయిన సుజాత మరి తెప్పిల్లుతుందా ? దాని భవిష్యత్ ఏ విధంగా వుంటుంది; అయ్యోభగవాన్! నీవు దయామయుడవనుటారే యిదేనా నీదయ....ఏడిచేశాళ్ళనే మరింత ఏడిపించడమే నీధ్యేయమా" ఆలోచిస్తూ కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ నడుస్తున్నాడు సీతారామయ్య. అతని ఆలోచనలకు భంగం వాటిల్లేట్లుగా "మామగారు.....మామగారూ...." అని పెద్ద పెద్ద కేకలు వెనుకనుంచి వినిపించాయి. సీతారామయ్య హఠాత్తుగా వెనుదిరిగి చూశాడు. తన అల్లుడు....తన అలుడు తనని గొంతెత్తి పిలుస్తున్నాడు. సీతారామయ్య తను వినేదేమిటో, తను ఏం చెప్తున్నాడో అర్థంకాక సంభ్రమంగా రొద్దుపడింగా అలాగేనిలబడిపోయాడు. చుట్టూవున్న పరిసరాల్నేగుర్తించేస్థితిలో లేదు ఆయన. సుధాకర్ గబగబా నడుస్తూ సీతారామయ్యనుచేరి "నడవండి" అన్నాడు. అతని మొహం ఎర్రగా కందగడ్డలావుంది గబగబా నడిచివచ్చినందువల్ల కొంచెం ఆయాసపడుతున్నాడు. అల్లుడ్ని భయంగా చూస్తూ ఏమిటో, ఎక్కడికో అర్థంకాక "ఎక్కడికి బాబూ" అన్నాడు సుధాకర్ చెదిరి సుదురుపై పడిన శ్రాపను పైకెగ రోసుకుంటూ అన్నాడు;

"నన్ను క్షమించండి మామగారూ! నేను చదువుకున్న వాడినైనప్పటికీ సంస్కార హీనంగా ప్రవర్తించాను అందుకు యిప్పుడు సిగ్గు పడుతున్నాను. మజాతను యింతవరకు తీసుకురాకుండా మిమ్మల్ని నొప్పించాను.....మజాతను వాన్నకు దుడిసి తెగించి తీసుకురాలేకపోయాను. నేను యీ వూరు నిన్న నే ఏదో పనిమీద వచ్చాను. వాన్న వాళ్ళతో సంబంధాలు చెప్పారు. నే నింకా ఓ సంగతి చెప్పలేదు. "అబ్బాయ్ కట్నం యిరవై వేలు వస్తుంది....పిల్లకూడా అన్నితో వస్తుంది....మన్నీ సంబంధంఒప్పుకుంటే నీ మొదటి భార్యకు విడాకులు ప్రయత్నం చేద్దా" అన్నారు. వాన్న తీవ్రపడుగుపడినట్టైంది. వాన్న ఉద్దేశ్యం అప్పటికి వాకు అర్థమైంది. కట్నంతోపాటే నన్ని పెళ్ళిళ్ళయి వా చేసుకోవాలన్న మాట! ఆ విషయంగురించే నేను ఆలోచిస్తూంటే మీరు రావడం కనిపించింది....నేను మీ యిద్దరి సంభాషణా విన్నాను ఏ పేరుముసేయని మజాత అనవసరంగా శిక్ష అనుభవిస్తోంది. నేను తిరస్కరిస్తే సుజాత జీవితం ఏమౌతుందో యీ రోజే వాకు తెలిసింది. ఒక వేళ తనకి దృష్టి లేకపోయిన నేను అప్పించగలను. నేను డాక్టర్ని.....వాన్నకు భయపడి నేను తెగించలేకపోయాను. యిప్పుడు యీ విషయమే వాన్నతో ఘర్షణపడి మీతో వస్తున్నాను. వాకూ....వాన్నకు తెగ తెంపులు జరిగింది. అస్థి యివ్వనన్నారు. ఆయన పోతెనేంది ఖర్చులేదు ఆయన మన సన్తత్వమే అంత నా జీవితంలో వాన్నను కాదని చేసిన పనియిది ఒక్కటే....మీరు క్షమిస్తారని ఆశిస్తున్నాను. నాకు శలవులేదు. సుజాతను తీసుకుని రేపు వెళ్ళిపోతాను. అనుమతివ్వండి." "సీతారామయ్య వింటున్న దేమిటో అర్థంచేసుకోవాసికి పది నిమిషాలు పట్టింది. ఆయన వదనంలో ఒక్కసారి వెయ్యిజ్యోతులకాంతి ప్రకాశించింది విచ్చిగా రెప్పవాల్చకుండా సుధాకర్ కేసి చూశాడు సుధాకర్ నవు తలవంచుకున్నాడు. సీతారామయ్య హఠాత్తుగా సుధాకర్ని ఆనందంతో కౌ